సాక్షి
ప్రకాశం
సోమవారం । 8 । ఏప్రిల్ । 2024


సభాప్రాంగణంలో ర్యాంపుపై ప్రజలకు అభివాదం చేస్తున్న సీఎం వైఎస్ జగన్


అన్నను చూసిన ఆనందంలో..

రంజాన్ వేళలు
సోమవారం - ఇఫ్తార్ : సా॥ 6.29
మంగళవారం - సహరీ : ఉ॥ 4.39

మేమంతా సిద్ధం సభకు హాజరైన జనసందోహంలో ఒక భాగం, ఫ్యాన్ గుర్తు చూపుతున్న ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి



ఊరూరా ఉప్పొంగిన
జన కెరటం

చండ ప్రచండంగా నిప్పులు కురిపిస్తున్న ఎండ. అయినా లెక్క చేయని అభిమానం.. పశ్చిమ ప్రకాశం జన సంద్రమైంది. తమ గుండెల నిండా నింపుకున్న అభిమాన ధనుడు సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని చూసేందుకు ఊళ్లకు ఊళ్లు కదిలి వచ్చాయి. కర్షకులు, కార్మికులు, మహిళలు పనులు పక్కన పెట్టి దండుగా తరలివచ్చారు. వృద్ధులు, దివ్యాంగులు తమ కుటుంబ సభ్యుల తోడుగా వచ్చి ఎదురు చూశారు. పిల్లలు, యువత రెట్టించిన ఉత్సాహంతో కేరింతలు కొడుతూ జై జగన్ నినాదాలతో హోరెత్తించారు. ఎన్నికల యుద్ధానికి మేమంతా సిద్ధమంటూ నినదించారు. ఊరూరా జనాభిమాన కెరటమై ఉప్పొంగింది. ప్రత్యర్థుల పాడు చూపులు సోకకుండా అక్క చెల్లెమ్మలు ఆడపడుచులుగా గుమ్మడి కాయలతో దిష్టి తీశారు. పూల వర్షం కురిపించారు. ఉదయం నుంచి రాత్రి వరకు ఊరూరా అదే అభిమానం, అదే ఆప్యాయతలతో 'మేమంతా సిద్ధం' ఎన్నికల ప్రచారంలో ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి బస్సుయాత్రకు ఆదివారం జిల్లా వాసులు బ్రహ్మరథం పట్టారు. ప్రతిపక్షాలు చేస్తున్న కుట్రలను వివరిస్తూ వారిని తరిమికొట్టాలని ఇచ్చిన జగన్ సింహనాదంతో 'మేమంతా సిద్ధం' అంటూ పశ్చిమ ప్రకాశం దద్దరిల్లింది.


జగన్ మామను చూసిన ఆనందంలో..


దర్శిలో బస్సు యాత్రకు హాజరైన అశేష జనసందోహం


సభా వేదికపై రాజన్నకు నివాళులు..


దర్శిలో..జగన్ వెంట బాలినేని, చెవిరెడ్డి, బూచేపల్లి


కనిగిరిలో సీఎం జగన్‌కు ముస్లిం సంప్రదాయ వస్త్రాన్ని కప్పుతున్న మున్సిపల్ చైర్మన్ గఫార్


బిడ్డచేతి స్పర్శ కోసం..


దర్శి.. గుమ్మడి కాయలతో దిష్టి తీస్తూ..


కనిగిరిలో ఉప్పొంగిన జనం


ఎంపీ అభ్యర్థి చెవిరెడ్డి, ఒంగోలు ఎమ్మెల్యే అభ్యర్థి బాలినేని, కొండపి అభ్యర్థి సురేష్, మార్కాపురం అభ్యర్థి అన్నా రాంబాబు, గిద్దలూరు అభ్యర్థి కేపీ నాగార్జునరెడ్డి, దర్శి అభ్యర్థి శివప్రసాదరెడ్డి, యర్రగొండపాలెం అభ్యర్థి చంద్రశేఖర్, కనిగిరి అభ్యర్థి నారాయణయాదవ్‌ను పరిచయం చేస్తున్న సీఎం జగన్

- 'మేమంతా సిద్ధం' బస్సు యాత్రకు బ్రహ్మరథం
- కదిలొచ్చిన స్టార్ క్యాంపెయినర్లు
- కేరింతలు, జై జగన్ నినాదాలతో హోరెత్తించిన వైనం

సాక్షిప్రతినిధి, ఒంగోలు: ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి చేపట్టిన 'మేమంతా సిద్ధం' బస్సు యాత్ర ఆదివారం ఉదయం 11 గంటలకు జువ్విగుంట క్రాస్ నుంచి బయలుదేరింది. శ్రీపొట్టిశ్రీరాములు నెల్లూరు జిల్లాలో పర్యటన ముగించుకుని శనివారం రాత్రి జువ్విగుంట క్రాస్‌కు చేరుకుని బస చేశారు. ఉదయం కొండపి, కనిగిరి, కందుకూరు నియోజకవర్గాలకు చెందిన పార్టీ నాయకులు కలుసుకున్నారు. ఒంగోలు ఎంపీ అభ్యర్థి చెవిరెడ్డి భాస్కరరెడ్డి, మంత్రి ఆదిమూలపు సురేష్‌తో కలిసి జగన్ బస్సుయాత్ర ప్రారంభించారు. జువ్విగుంట క్రాస్ రోడ్డు వద్ద భారీగా చేరుకున్న మహిళలు, యువతకు, ప్రజలకు అభివాదం చేసుకుంటూ యాత్ర ముందుకు సాగింది. అనంతరం కె.అగ్రహారం సెంటర్‌కు రాగానే మంత్రి సురేష్ ఆధ్వర్యంలో వైఎస్సార్ సీపీ శ్రేణులు పది క్రేన్లు భారీ గజమాలలతో ఘన స్వాగతం పలికారు. మహిళలు, యువకులు, ప్రజలు నృత్యాలు, కేరింతలు కొడుతూ మిద్దెలపై నుంచి జనం పూలవర్షం కురిపించారు. రోడ్డు పొడవునా రెండు కిలోమీటర్ల దూరం బంతి పూలు పరచి అపూర్వ స్వాగతం పలికారు. మండుటెండను సైతం లెక్క చేయకుండా రోడ్డుకు ఇరువైపులా మహిళలు, వృద్ధులు, యువత, నిల్చుని సీఎంకు జేజేలు పలికారు. అగ్రహారం వద్ద భారీగా తరలివచ్చిన అభిమాన గణానికి జగన్‌మోహన్‌రెడ్డి బస్సు ఎక్కి అభివాదం చేశారు. బస్సు యాత్ర, సభా కార్యక్రమాల్లో సీఎం జగన్ వెంట ఒంగోలు ఎమ్మెల్యే, మాజీ మంత్రి బాలినేని శ్రీనివాసరెడ్డి, జెడ్పీ చైర్‌పర్సన్ బూచేపల్లి వెంకాయమ్మ, ఎమ్మెల్యే టీజేఆర్ సుధాకర్‌బాబు, ఎమ్మెల్యే అభ్యర్థులు అన్నా వెంకట రాంబాబు, కేపీ నాగార్జునరెడ్డి, బుర్రా మధుసూదన్ యాదవ్, బూచేపల్లి శివప్రసాద రెడ్డి, దద్దాల నారాయణ యాదవ్, తాటిపర్తి చంద్రశేఖర్, వైఎస్సార్ సీపీ జిల్లా అధ్యక్షుడు, ఏపీఐఐసీ చైర్మన్ జంకె వెంకటరెడ్డి, మాజీ ఎమ్మెల్యేలు కదిరి బాబూరావు, ఉడుముల శ్రీనివాసరెడ్డి, రెడ్డి కార్పొరేషన్ చైర్మన్ చింతలచెరువు సత్యనారాయణరెడ్డి, పీడీసీసీ బ్యాంకు చైర్మన్ వైఎం ప్రసాదరెడ్డి తదితరులు ఉన్నారు. మార్కాపురం, యర్రగొండపాలెం, దర్శి, కనిగిరి, కొండపి, గిద్దలూరు, ఒంగోలు నియోజకవర్గాల నుంచి అధిక సంఖ్యలో కార్యకర్తలు హాజరయ్యారు.



దర్శిలో అశేష జనవాహినికి అభివాదం చేస్తున్న సీఎం జగన్‌మోహన్‌రెడ్డి

మహిళలు, వృద్ధులకు ఆత్మీయ పలకరింపు:
సీఎం జగన్‌మోహన్‌రెడ్డి 'మేమంతా సిద్ధం' బస్సుయాత్ర ఆద్యంతం ఆత్మీయ పలకరింపులతో సాగింది. జువ్విగుంట క్రాస్ రోడ్డు దగ్గర నుంచి మండల పరిధిలోని పరుచూరివారిపాలెం వరకు అక్కడక్కడా మహిళలు, వృద్ధుల దగ్గరకు వెళ్లి పలకరించారు. అవ్వా, తాత ఎలా ఉన్నారంటూ పలకరించారు. నీ చల్లని పాలనలో నెల నెలా పింఛన్‌తో సంతోషంగా జీవిస్తున్నామని ఆనందం వెలిబుచ్చారు. కొందరు మహిళలు తమకు డ్వాక్రా రుణాల మాఫీతో ఆర్థిక భారం తీరిందని పెద్ద పెద్దగా కేకలు వేస్తూ సంతోషాన్ని వ్యక్త పరచగా సీఎం జగన్ చిరునవ్వుతో అభివాదం చేశారు.

కనిగిరిలో జననీరాజనం..
ఉదయం సుమారు 11.20 గంటలకు కనిగిరి నియోజకవర్గం పీసీపల్లి మండలం పాలేటిగంగ వద్ద ప్రారంభమైన బస్సుయాత్ర మధ్యాహ్నం 3.10 గంటలకు కనిగిరి మండలం యడవల్లి గ్రామం వరకు సాగింది. 3.40 గంటల వరకు నియోజకవర్గంలో సీఎం వైఎస్.జగన్‌మోహన్ రెడ్డి రోడ్ షో అద్యంతం జననీరాజనాలతో సాగింది. అడుగడుగునా ప్రజలు ఘన స్వాగతం పలికి జయహో జగన్... జయహో జగన్ అంటూ నినదించారు. జగన్ నినాదాలతో కనిగిరి పట్టణం అంతా మార్మోగింది. సీఎం జగన్‌తో కరచాలనం చేసేందుకు, పలకరించేందుకు కనిగిరి ప్రజలు పోటీ పడ్డారు. అలవలపాడు, రామాపురం, చిన ఇర్లపాడు, పేరంగుడిపల్లి మీదుగా కనిగిరి మున్సిపాలిటీలోని చింతలపాలెం వరకు సాగింది. ఈ క్రమంలో ప్రతి చోట ప్రజలు సీఎం జగన్‌మోహన్‌రెడ్డిని కలిసేందుకు పోటీ పడ్డారు. వికలాంగులు, వృద్ధులు, మహిళలను జగన్‌మోహన్‌రెడ్డి పలకరించి వారికి ఇచ్చిన వినతులను స్వీకరించారు. స్థానిక పామూరు బస్టాండ్ సెంటర్ జన సంద్రంగా మారింది.

రహదారి వెంట జనకేరింతలు...
కనిగిరి పట్టణంలో నుంచి యడవల్లి వరకు సాగిన బస్సుయాత్రకు ప్రతి చోట మండుటెండను సైతం లెక్కచేయలేదు. వీధుల్లో నుంచి మహిళలు, యువకులు, వృద్ధులు సైతం రోడ్ల పైకి వచ్చి జయహో జగన్, జయహో జగన్ అంటూ కేరింతలు వేస్తూ పూలవర్షం కురిపిస్తూ భవనాలపై నుంచి సీఎం, సీఎం అంటూ కేకలు వేస్తూ తమ అభిమానాన్ని చాటుకున్నారు. తన కోసం ఎదురు చూసిన ప్రజలను చూసి జగన్ బస్సులో నుంచే అభివాదం చేస్తూ చిరునవ్వుతో సంతోషం వ్యక్తం చేశారు. కనిగిరి ఎమ్మెల్యే అభ్యర్థి దద్దాల నారాయణ యాదవ్ ఆధ్వర్యంలో కనిగిరి పట్టణం నుంచి సుమారు పది కిలో మీటర్లు సీఎం జగన్ బస్సుయాత్ర ఎంతో ఉత్సాహభరితంగా సాగింది. నందనమారెళ్ల జంక్షన్ వద్ద పార్టీ శ్రేణులు భారీ జెండాలు చేతబూని రోడ్డు పైకి వచ్చి ఘన స్వాగతం పలికారు. అత్యంత ఉత్సాహంగా ప్రజలు అన్ని గ్రామాల నుంచి అక్కడికి చేరడంతో కొద్ది సేపు బస్సుయాత్ర ఆలస్యంగా ముందుకు సాగింది. బాలకోటేశ్వరపురం వద్ద ఎస్సీ కాలనీ వాసులు రోడ్డుపైకి రావడంతో ఒక్కసారిగా సీఎం వైఎస్ జగన్ బస్సును ఆపి కిందకు దిగారు. అక్కడి ప్రజలు ఎస్సీ కాలనీ ప్రధాన గ్రామానికి దూరం ఉందని, సుమారు 40 మంది పిల్లలు నందనమారెళ్ల వద్దకు వెళ్లేందుకు ఇబ్బందులు పడుతున్నారని, ప్రత్యేక పాఠశాలను ఏర్పాటు చేయాలని గ్రామస్తులు స్పందన, భాస్కర్‌రావు తదితరులు సీఎంకు విన్నవించారు. వెంటనే స్పందించిన సీఎం వాటిని పరిశీలించి తగు చర్యలు తీసుకుంటామని తెలిపినట్లు స్థానికులు వివరించారు. అనంతరం బస్సుయాత్ర ముందుకు సాగింది.


కనిగిరిలో సీఎం జగన్‌పై పూలవర్షం


పొన్నలూరులో పొగాకు రైతులతో..


పొలాల నుంచి అభిమాన నేతను చూసి మురిసిపోతూ..


కొనకనమిట్ల... యువతి కేరింత


కే అగ్రహారం వద్ద భారీ గజమాలలతో స్వాగతం

అంతా జగన్ మయం...

ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి బస్సు యాత్ర ఆదివారం మధ్యాహ్నం 2 గంటలకు మార్కాపురం నియోజకవర్గంలోని పెద్దారికట్లకు చేరగానే అక్కడ మార్కాపురం, గిద్దలూరు, వైఎస్సార్ సీపీ అభ్యర్థులు, ఎమ్మెల్యేలు అన్నా రాంబాబు, కేపీ నాగార్జునరెడ్డి ఘన స్వాగతం పలికారు. వేలాది మంది అభిమానులు, కార్యకర్తలు జై జగన్... నినాదాలతో ఆ ప్రాంతమంతా హోరెత్తించారు. బస్సు దిగిన సీఎం ఆప్యాయంగా ప్రజలకు చేయెత్తి అభివాదం చేస్తూ పలకరించారు. ఆయనతో కరచాలనం చేసేందుకు పలువురు కార్యకర్తలు, నాయకులు పోటీపడ్డారు.

సిద్ధం సభా కార్యక్రమం ముగిసిన తరువాత రాత్రి గం.8.15కు దర్శి మండలం రాజంపల్లికి చేరుకున్నారు. గం.8.40కి దర్శి పట్టణంలోకి ప్రవేశించారు. దర్శిలో భారీగా జనసందోహం సీఎం జగన్‌కు అడుగడుగునా ఘన స్వాగతం పలికారు. అక్కడి నుంచి వెంకటాచలంపల్లిలో ఏర్పాటు చేసిన రాత్రి బసకు 10.15 గంటలకు చేరుకున్నారు. సోమవారం ఉదయం 9 గంటలకు సీఎం జగన్ పింఛన్‌దారులతో ముఖాముఖి కార్యక్రమం నిర్వహించనున్నారు.


కొనకనమిట్ల క్రాస్ వద్ద జనకోలాహలం


కే అగ్రహారం వద్ద బస్సులో నుంచి అభివాదం చేస్తున్న సీఎం జగన్


చల్లగుండు మనవడా..


నేను ఉన్నాను.. నేను విన్నాను.. రామాపురం


ఏ దిష్టీ తగలకుండా.. అజీజ్‌పురం


అడుగడుగునా అదే ఆదరణ.. పొదిలి

అభిమాన సంద్రం..!

ప్రజాభిమానం పెల్లుబికింది. జననేతకు అడుగడుగునా తోడయింది. సంక్షేమ రథసారధి బస్సు యాత్రకు బాసటగా నిలిచింది. చిన్నాపెద్దా.. ముసలీముతకా.. అక్కాచెల్లి.. అన్నాతమ్ముడు.. అవ్వాతాత.. తామంతా సిద్ధమంటూ చేతులు కలిపారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి మేమంతా సిద్ధం పేరుతో తలపెట్టిన బస్సు యాత్రలో భాగమయ్యారు. శనివారం రాత్రి పొన్నలూరు మండలం చెన్నిపాడు వద్ద ప్రకాశం జిల్లాలోకి బస్సు యాత్ర ప్రవేశించింది మొదలు.. ఆదివారం రాత్రి దర్శి మండలం వెంకటాచలంపల్లి వద్ద బస చేసేంత వరకూ అడుగడుగునా హారతులు పట్టారు. పొదిలి వద్ద జరిగిన భారీ బహిరంగ సభకు కదంతొక్కారు. ఐదేళ్లుగా తమ కష్టాలు తీర్చిన జగనన్నను చూసి మురిసిపోయారు. జై జగన్ నినాదాలు మార్మోగాయి.

– సాక్షి నెట్‌వర్క్


మంచిగున్నావా పెద్దాయనా..? రామాపురం


స్వాగత తోరణాలు.. కొనకనమిట్ల




జగనన్నతో సెల్ఫీ.. జువ్విగుంట క్రాస్‌రోడ్డు వద్ద


అభిమానులకు అభివాదం.. కనిగిరి


దర్శిలో జనసందోహానికి సీఎం జగన్ అభివాదం..

జనం నోట.. జగన్ మాట..!

పొదిలి: ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి మేము సైతం సిద్ధం సభలో చేసిన ప్రసంగానికి ప్రజల నుంచి పెద్దఎత్తున స్పందన లభించింది.

- ప్రజలకు మేలు చేస్తున్న వలంటీర్లపై తన మనిషైన నిమ్మగడ్డ రమేష్ ద్వారా కోర్టులో కేసు వేయించి వారి ద్వారా పింఛన్ల పంపిణీ ఆపిన చంద్రబాబు శాడిస్టు. అవునా..కాదా..? అని సీఎం ప్రశ్నించగా, ప్రజలంతా అవునంటూ గట్టిగా అరిచి చెప్పారు.
- 2014, 2019లో ఎన్‌డీఏ కూటమి కేంద్ర ప్రభుత్వం వచ్చినప్పుడు ఇచ్చిన హామీలు అమలు చేశారా..? అని ప్రశ్నించగా.. లేదని ప్రజలు చెప్పారు.
- మీ పొదిలి, మార్కాపురం, ఒంగోలును చంద్రబాబు సింగపూర్‌లా చేశాడా అని అన్నప్పుడు.. అభివృద్ధే చేయలేదని చెప్పారు.
- రైతులు, డ్వాక్రా మహిళల రుణాలు మాఫీ చేశాడా అని మహిళలు, రైతులను ప్రశ్నించినప్పుడు.. చంద్రబాబు మోసం చేశాడంటూ గ్యాలరీ నుంచి ప్రజలు గట్టిగా చెప్పారు.
- ఇంటికొక ఉద్యోగం, 2 వేల నిరుద్యోగ భృతి ఇచ్చారా..? అని యువతను జగన్‌మోహన్‌రెడ్డి ప్రశ్నించినప్పుడు.. చంద్రబాబు తమను మోసం చేశాడని, బాబును మేం నమ్మమంటూ యువత హోరెత్తించారు.
- ప్రభుత్వ పథకాలతో లబ్ధిపొందిన గీతాంజలి అనే బీసీ మహిళను టీడీపీ సోషల్ మీడియా వారు ఆత్మహత్య చేసుకునేలా వేధించారు.. అవునా..కాదా..? అని సీఎం జగన్ అన్నప్పుడు ప్రజలందరూ పెద్దఎత్తున చంద్రబాబే కారణమని అన్నారు.
- మీకు మేలు జరిగితేనే నాకు ఓటు వేయండని జగన్‌మోహన్‌రెడ్డి అన్నప్పుడు మా ఓటు మీకే జగనన్నా అంటూ ప్రజలు హామీ ఇచ్చారు.
- వైఎస్సార్ సీపీ ప్రభుత్వంలో సచివాలయాలు, ఆర్‌బీకేలు, విలేజ్ హెల్త్ క్లినిక్‌లు, ఫ్యామిలీ డాక్టర్లు, పింఛన్ 3 వేలు, రైతు భరోసా, ఇన్‌పుట్ సబ్సిడీ, సున్నా వడ్డీ రుణాలు, ఉచిత కరెంటు, భూముల రీ సర్వే చేసింది ఎవరని జగన్‌మోహన్‌రెడ్డి ప్రశ్నించినప్పుడు.. మీరే జగనన్నా అంటూ ప్రజలు తెలిపారు.


ఫొటో షూట్.. అజీజ్‌పురం


జనసునామీ.. కొనకనమిట్ల


సెల్ఫీ టైం.. రామాపురం


మండుటెండలో జగన్ మామ కోసం.. కనిగిరి


హాయ్ జగన్ మామ.. కనిగిరి


మేనమామకు పూలతో స్వాగతం.. కనిగిరి


బస్సు యాత్రకు బ్రహ్మరథం.. కొనకనమిట్ల


సీఎంతో కష్టం చెప్పుకుంటూ.. పొన్నలూరు


కనిపించాడా జగన్ మామ.. కనిగిరి


పెద్దాయన అభివాదం.. కనిగిరి


అభిమానుల అభయహస్తాలు.. పెదఅలవలపాడు


జగనన్నా.. ఇటు చూడన్నా.. కనిగిరి


చెట్టెక్కిన అభిమానం.. కొనకనమిట్ల


పార్టీ కండువాతో చిన్నారి.. కనిగిరి


యువకెరటం.. కొనకనమిట్ల


చిన్నారికి నేనున్నానంటూ.. పెదఅలవలపాడు


జెండాతో జాతరా.. కనిగిరి


రాత్రివేళ సైతం మహిళాభిమానం.. పొదిలి


అభిమాని ఫొటో ప్రదర్శన.. కనిగిరి


అదిగో జగనన్న.. అజీజ్‌పురం


బాలిక.. చిత్రమాలిక.. పొదిలి


దర్శిలో ఆకట్టుకుంటున్న సీఎం జగన్ విద్యుత్ కటౌట్లు

ప్రభుత్వ ఉద్యోగం ఇప్పించన్నా..



''నేను ఒంటరి మహిళ. పారిశుద్ధ్య కార్మికురాలిగా పనిచేస్తున్నాను. కరోనా సమయంలో పాలిటెక్నిక్ కాలేజీలో ఏర్పాటు చేసిన క్వారంటైన్‌లో పనిచేశాను. క్వారంటైన్‌లో పనిచేసిన వారికి ప్రభుత్వ ఉద్యోగం ఇస్తామన్నారు. కానీ నాకు ప్రభుత్వ ఉద్యోగం రాలేదు..'' అని కందుకూరుకు చెందిన మార్నెళ్ల అచ్చమ్మ సీఎం జగన్‌మోహన్‌రెడ్డిని కలిసి తన సమస్యను విన్నవించుకుంది. దీనిపై స్పందించిన సీఎం సమస్య పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు.

– మార్నెళ్ల అచ్చమ్మ

నా కుమార్తె అనారోగ్యానికి వైద్యం చేయించండి సార్..



జగన్‌మోహన్‌రెడ్డి బస్సు యాత్ర జువ్విగుంట క్రాస్‌రోడ్డు వద్ద బయలుదేరిన కొద్దిసేపటికే రోడ్డు పక్కన ఉన్న కందుకూరు మండలం కొండముడుసుపాలేనికి చెందిన కమ్మ కేసరిని జగన్ పలకరించారు. కేసరి తండ్రి కేశవులు మాట్లాడుతూ ''నేను తాపీ మేస్త్రీగా పని చేస్తున్నాను.. నా కుమార్తెకు అనారోగ్య సమస్య ఉంది. ఇప్పటి వరకు రూ.3 లక్షలు ఖర్చుపెట్టాను..మరో రూ.5 లక్షలు కావాలని డాక్టర్లు చెప్పారు..అంత స్తోమత లేదయ్యా..'' అని విన్నవించగా స్పందించిన సీఎం జగన్ ''మన డాక్టర్లు ఉన్నారు.. ఆస్పత్రిలో చికిత్స చేస్తారు.'' అని భరోసా ఇచ్చారు.

– కేశవులు

ఇంటిపట్టా ఇప్పించన్నా..



బస్సు యాత్రలో భాగంగా సీఎం జగన్‌ను జువ్విగుంట క్రాస్ రోడ్డుకు కొద్దిదూరంలో పొన్నలూరుకు చెందిన పోకూరి సుజాత తన కుమారునితో కలిసింది. ''అన్నా నాకు ఇల్లు లేదు. ఇంటి స్థలం లేదు. నాకు ఇంటి పట్టా కావాలన్నా'' అని కోరింది. స్పందించిన సీఎం ఇంటి స్థలం ఇప్పిస్తానని హామీ ఇచ్చారు.

– పోకూరి సుజాత

మా తమ్ముడిని టీడీపీ నాయకులు పొట్టన పెట్టుకున్నారు



''మా తమ్ముడిని టీడీపీ నాయకులు అన్యాయంగా నడి రోడ్డుపై కర్రలతో దాడి చేసి పొట్టనపెట్టుకున్నారని'' పీసీపల్లి మండలం అలవలపాడుకు చెందిన కంచర్ల తిరుపతమ్మ బస్సు యాత్రలో గ్రామానికి వచ్చిన సీఎం జగన్ దృష్టికి తెచ్చింది. ''నా తమ్ముడు గోగడ శింగయ్యను టీడీపీ నాయకులు నడిరోడ్డుపై కర్రలతో దాడి చేసి చంపారు. నాకు, నా మేనల్లుడు గోగడి సురేష్‌లకు కూడా తీవ్ర గాయాలైన కోలుకున్నాం. సుమారు 7 సంవత్సరాల నుంచి నా సోదరుడిని చంపిన వారిపై కోర్టుల్లో యుద్ధం చేస్తున్నాం. కానీ లాభం లేకుండా పోయింది. హంతకులు నా కళ్ల ముందే తిరుగుతున్నారు. వారిని శిక్షించి మాకు న్యాయం చేయన్నా..'' అని తిరుపతమ్మ సీఎం జగన్‌కు విన్నవించుకుంది.

– తిరుపతమ్మ